


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 22-08-2023 సంపుటి : 04 సంచిక : 311 పేజీలు : 8 వెల : రూ 3-00

## 2014కు ముందంతా కుంభకోణాల యుగం..

### ప్రస్తుతం ప్రతి పైసా పేదల ఖాతాల్లోకే: ప్రధాని మోదీ



దిల్లీ: కాంగ్రెస్ పాలనలో పేద ప్రజల హక్కులు, సంపద దోపిడీకి గురయ్యాయని ప్రధాని మోదీ విమర్శించారు. 2014కు ముందు దేశంలో చోటు చేసుకున్న అవినీతి, కుంభకోణాలను ప్రజలు మర్చిపోరని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు."2014కు ముందు కాంగ్రెస్ పాలనలో దేశంలో జరిగిన అవినీతి, కుంభకోణాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. పేద ప్రజల హక్కులు, సంపద దోపిడీకి గురయ్యాయి. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ సాయం వారి చేతికి అందకముందే దోపిడీకి గురయ్యేది. కానీ, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందించే నగదు సాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి చేరుతుంది. ప్రజలు పేదరికం నుంచి బయటపడుతున్నారు. వ్యవస్థలో దోపిడీని అడ్డుకుంటే పేదల సంక్షేమానికి ఎక్కువ మొత్తం ఖర్చు చేయొచ్చు. దానివల్ల ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది" అని ప్రధాని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ 2014లో 10వ స్థానంలో ఉంటే ప్రస్తుతం ఐదో స్థానానికి చేరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పన్ను రూపంలో చెల్లించే ప్రతి పైసా దేశాభివృద్ధికి ఖర్చవుతుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. అందుకే 2014 తర్వాత పన్ను చెల్లింపుదా రుల సంఖ్య గణనీయంగా పెరిగి ంది. ఆదాయపన్ను శాఖ గణాంకాల ప్రకారం పన్ను చెల్లించే వ్యక్తి సగటు ఆదాయం 2014లో రూ. నాలుగు లక్షలుగా ఉంటే.. తొమ్మిదేళ్లలో రూ. 13 లక్షలకు పెరిగింది. గత ఐదేళ్లలో సుమారు 13.50 కోట్ల మంది భారతీయులు బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువన్న ఉన్నవారు) నుంచి బయటపడ్డారని నీతి ఆయోగ్ నివేదిక చెబుతోంది" అని ప్రధాని మోదీ తెలిపారు.

## ముస్సిపల్ కౌన్సిల్ హాల్ లో నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల పై మంత్రి సమీక్ష సమావేశం



ఎమ్మిగనూరు ఆగష్టు 21 విభారె న్యూస్. సోమవారం రోజు మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యేలు, జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులతో రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సిఎంజగన్ వరాలు




విజయవాడ,ఆగస్ట్21 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వ ఉద్యోగులపై వరాల జాల్లు కురిపించారు. సీఎం జగన్ కీలక హామీలు ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న డీఏలో ఒకటి దసరా కానుకగా అందిస్తామన్నారు. హెల్త్ సెక్టార్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ఐదు రోజుల క్యాజువల్ లీవ్స్ మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. 2019 నుంచి 3 లక్షల 19 వేల ప్రభుత్వ ఉద్యోగులను నియమించామని.. 53 వేల మంది హెల్త్ సెక్టార్‌లో నియమించామని గుర్తు చేశారు. ఉద్యోగులు రిటైరయ్యాక వారి జీవితాల్లో మంచి జరగాలని తీసుకొచ్చామన్నారు. ఉద్యోగ వ్యవస్థను మెరుగుపరిచేలా అడుగులు వేశామన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీఎన్జీవో 21 వ రాష్ట్ర మహా సభల్లో జగన్ ప్రారంభోపాన్యాసం చేశారు. ఏపీ ఎన్జీవో సంఘ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని సంస్కరణలు అమలు చేస్తూనే ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభు త్వంగా పేరు తెచ్చుకున్నామని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వాతలో పోలిస్తే తమ ప్రభు త్వం వారికి అన్నివిధాలుగా అండ దండలు అందించిందని అన్నారు. ఉద్యోగుల బాగు కోరే ప్రభుత్వంగా జీపీఎస్ తీసుకొచ్చామని గుర్తు చేశారు. రేపో ఎల్లుండో దీనిపై ఆర్డినెన్స్ వస్తుందని తెలిపారు. నిజాయితీగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించామన్నారు. సీఎం జగన్. (మిగతా 7లో )

## నరసింహ (ఈరన్న) స్వామికి వెండి పల్లకి అందజేసిన చేసిన ఎమ్మెల్యే దంపతులు



కౌతాళం ఆగష్టు 21 విభారె న్యూస్. శ్రావణమాసం సందర్భంగా కౌతాళం మండల పరిధిలోనిఉరుకుందలో వెలసిన శ్రీ నరసింహ ఈరన్నస్వామికి వెండి పల్లకి,3 బంగారు కలశాలను మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సతీమణి జయమ్మ చేయించి స్వామివారికి బహుకరించారు. సోమవారం అక్కడి ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ నరసింహ ఈరన్నస్వామికి సమర్పించారు. పూజారులు ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో సీఎం జగన్‌లో ఫ్రస్టేషన్: చంద్రబాబు




## మీడియా సంస్థలపై అక్కసు తగదు

### జగన్ తీరుపై మండిపడ్డ లోకేశ్

అమరావతి,ఆగస్ట్21 పాలకుల అవినీతిని, అసమర్థతను ప్రజల దృష్టికి తెచ్చే మీడియా సంస్థల మీద పగబట్టడం ప్రజాస్వామ్యానికే ముప్పు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పత్రికల పట్ల అక్కసు వెల్లగక్రరాదన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈనాడు మీద పగబట్టి, ఆ పగను మార్గదర్శి సంస్థలపై తీర్చుకుంటున్న జగన్ రెడ్డి శాడిజాన్ని ప్రజలంతా చూస్తున్నారన్నారు. తన చేతిలో ఉన్న ప్రభుత్వ సంస్థలన్నింటినీ పగ తీర్చుకోవడం కోసం జగన్ వాడుకోవడం చూస్తే... ఆ సైకో చేష్టల పట్ల ప్రజలకు జుగుప్స కలుగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఇదంతా చేస్తున్నది ప్రజల శ్రేయస్సు కోసమే అనుకుంటే పోలవరం కట్టాలని... రాజధాని అమరావతిని నిర్మించాలని డిమాండ్ చేశారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకానీ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న మీడియా అధిపతులను వేధించకండి అంటూ లోకేశ్ పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ప్రజలు హర్షించరని గుర్తించాలని అన్నారు.



## జగనన్నకు చెబుదాం

### స్పందన కు 215 అర్జీలు
### జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 21 విభారె న్యూస్ :-ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో స్వీకరించిన విజ్ఞప్తులపై సత్వర చర్యలు గైకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర జిల్లాధికారులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా పెండింగులో వున్న 132 రీఓపెన్ సర్వీసులకు సంబంధించి దరఖాస్తులన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. మొక్కుబడి రీతిలో క్లోజ్ చేయకుండా అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. పెండింగ్ లో ఉన్న జగనన్నకు చెపుదాం ఈకేవైసీని రెండు, మూడు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన 1372 పనుల్లో 705 పనులు పురోగతిలో వున్నాయని మిగిలిన



పనులు వెంటనే గ్రౌండ్ లోకి తీసుకరావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే త్వరితగతిన పూర్తి చేసి బడి బయట ఉన్న విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. 1)బనగానపల్లె మండల నివాసి మాజీ సైనికుడు ఎస్ ఎం బాషా తనకు మాజీ సైనికుల కోటా కింద 2012 సంవత్సరంలో సర్వే నెం. 174, 175 లలో 9.8 సెంట్లు ఇచ్చారని... సదరు భూమిలో సాగు చేసుకుంటున్నానని జి.ఓ 297 ప్రకారం అసైన్మెంట్ నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 215 మంది అర్జీదారులు తమ సమస్యలపై వినతి పత్రాలుజిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు సమర్పించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ వారు ఆదేశాలు జారీ చేశారు.

## ఉరవకొండలో భారీగా ఓట్ల తొలగింపు.. మరో ఉన్నతాధికారిపై వేటు

అమరావతి: అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు వ్యవహారంలో మరో ఉన్నతాధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. అనంతపురంలో గతంలో జడ్పీ సీఈవోగా పనిచేసిన శోభా స్వరూపా రాణిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే జడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డిని ప్రభుత్వం సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఆయన కంటే ముందు అదే స్థానంలో పనిచేసిన స్వరూపా రాణి పైనా తాజాగా సస్పెన్షన్ వేటు పడింది. ప్రస్తుతం ఆమె బాపట్ల జిల్లాలో ఈటీసీకు గెజిటెడ్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 2020, 2021వ సంవత్సరాల్లో తెదేపా మద్దతుదారులకు చెందిన ఓట్లను.. నోటీసులు ఇవ్వకుండానే అధికారులు తొలగించారు. ఫారం-7కు సంబంధించి అనుసరించాల్సిన నిబంధనలను పక్కన పెట్టి.. ఒకే దరఖాస్తుపై పెద్ద మొత్తంలో ఓట్లను జాబితా నుంచి తీసేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ గతేడాది అక్టోబరు 27న కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన కేంద్ర ఎన్నికల సంఘం.. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోక తప్పలేదు.



# సంపాదకీయం

మంగళవారం 22-08-2023

## కంపెనీలపై అజమాయిషీ ఏదీ ?

ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు రక్షణ లేకుండ అపోయింది. ఉద్యోగాల్లో తీసుకుంటున్న సందర్భంగా సవాలక్ష నిబంధనలు పెడుతున్న కంపెనీలు...ఉద్యోగాల తొలగంపును సునాయాసంగా చేపడుతున్నాయి. ఎలాంటి నోటీసులు కూడా లేకుండా మీ సేవలు అవసరం లేదన్న రీతిలో తొలగిస్తున్నాయి. మంచి కంపెనీలు కదా అని కంపెనీల్లో చేరిన ఉద్యోగులకు దినదినగండం గా ఉద్యోగాలు మారాయి. ఎప్పుడు తొలగిస్తారో తెలియదు. నమ్మకంతో ఉద్యోగంలో చేరినా ఎప్పటివరకు ఉంటామో తెలియని పరిస్థితి ఉంది. పెరుగుతున్న ధరలతో మార్కెట్‌లో ఇప్పటికే తీవ్ర సంక్షోభం నెలకొంది. అయినా కిమ్మనకుండా ఇచ్చిన ఉద్యోగం తీసుకుని పనిచేస్తున్నారు. కార్మిక శాక ఉద్యోగాల తొలగింపును పెద్దగా పట్టించుకోవడం లేదు. పనిగంటలపై నిబధంనులు లేవు. కార్మిక వేధింపులు పట్టడం లేదు. ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నాయి. దేశీయంగానూ కార్మిక చట్టాలను టెక్ కంపెనీలు అమలు చేసేలా కఠిన చర్యలు చేపట్టాలి. కంపెనీలకు భారీగా రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఉద్యోగాల తొలగింపుపై కంపెనీలను నిలదీయాలి. కఠిననిబంధనలు విధించాలి. లాభాలు తింటూ పోవడం కాదు..ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత కంపెనీలదే అని స్పష్టంగా తెలియచేయాలి. ఇష్టం వచ్చినట్లుగా తొలగిస్తే వారికి అండగా ఉన్నామన్న విషయం గుర్తు చేయాలి. ప్రభుత్వాలే ఈ బాధ్యత తీసుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం దక్కదు. ఈ క్రమంలో ఐటి ఉద్యోగాలు కూడా ఎండమావిలా తయారయ్యాయి. ఎప్పుడు ఊడుతుందో తెలియని ఉద్యోగంతో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడుతున్నాయి. ఉద్యోగాల తొలగింపులపై కంపెనీలు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. వరుసగా ఉద్యోగాలు తొలగిస్తూ పోతున్నారు. ఉద్యోగాలను ఆఫర్ చేసి..తీరా ట్రైనింగ్ పూర్తయ్యాక సగం జీతాలే ఇస్తామంటున్న కంపెనీల నిజాయితీ ఏమిటో ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఈ క్రమంలో ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి ..జీతాలు కొంచెం తగ్గించి లేదా బోనస్‌లు లాంటివి ఇవ్వకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఉంటే ఆయా కంపెనీల నిజాయితీ నిలిచేది. కానీ ఉద్యోగాలు తొలగిస్తే ఆ కుటుంబాలు ఏమయిపోతాయన్న కనీస ఆలోచన లేకుండా... సామాజిక బాధ్యతను కంపెనీలు విస్మరిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తూ ఐటి సంస్థలు వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో తీవ్ర అశాంతికి కారణమవుతుందన్న బాధను పట్టించుకోవడం లేదు. సమాజంలో అభద్రతా భావం ఏర్పడుతోంది. ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నిమమకు నీరెత్తినట్లుగా ఉంటున్నాయి. కేంద్ర కార్మిక శాఖ అసలు ఉందోలేదో అన్నది కూడా తెలియడం లేదు. ప్రభుత్వాలు కూడా వీటిని పట్టించుకోకపోవడంతో కంపెనీలు ఉద్యోగులును తొలగించుకునే క్రమంలో పదెద్గా లెక్క చేయడం లేదు. ఇకపోతే ప్రపంచ వా÷-యప్తంగా రెసిషన్ ఆరణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో అధిక సంఖ్యాకులు భారతీయులే నన్న విషయం మరింత కలవరాన్ని కలిగిస్తోంది. అయినా మనదేశంలో పాలకులకు కూడా ఏమీ పట్టడం లేదు. వారిని ఎలా ఆదుకోవాలో అన్న ఆలోచన చేయడం లేదు. ఓ సంస్థ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఓ రెండు లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగిం చాయి. గత ఏడాది మొదలయిన తొలగింపు ప్రక్రియ 2023లో కూడా కొనసాగుతోంది. జనవరి నెలలో రోజుకు సగటున 3 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా! ఇలా 166 ఐటి కంపెనీలు 65 వేల మందిని ఉద్యోగాల నుండి తొలగించాయి. అనేక చిన్నాచితక కంపెనీలతో పాటు అమెజాన్, గూగుల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, మైక్రోసాప్ట్ వంటి దిగ్గజ ఐటి సంస్థలు కూడా ఉద్యోగులను సాగనంపే పక్రియలో పోటీ పడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాది కాలంలో భారతదేశంలో ఉద్యోగాలు పోగొట్టుకున్న టెకీల సంఖ్య 22 వేల దాకా ఉంటుందని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా వివిధ కంపెనీలు తొలగించిన వారిలో 40 శాతం మంది భారతీయులే అని వివిధ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రానున్న రోజుల్లో కోల్పోయే ఉద్యోగాల్లోనూ భారతీయులే అధికంగా ఉంటారని కూడా ఆ సంస్థలు పేర్కొంటున్నాయి. అదే జరిగితే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు పోగొట్టుకున్న భారతీయ యువత పరిస్థితి గందర గోళంగా మారింది. దీనికితోడు హెచ్1బి వీసాల నిబంధనలు వారి పరిస్థితిని మరింత అయోమయానికి గురిచేస్తున్నాయి. 60 రోజుల్లో వేరే ఉద్యోగం చూసుకోవాలని లేనిపక్షంలో స్వదేశానికి వెళ్లిపో వాలని ఈ నిబంధన పేర్కొంటోంది. దీంతో వేలాదిమంది భారతీయ యువతీయువకులు దేశం కానీ దేశంలో ఉద్యోగాల వేటలో మునిగిపోయారు.ఇప్పుడిది సమాజంలో అశాంతికి కారణం కానుంది. ఉన్నపళం గా ఉద్యోగాలను తొలగిస్తే ఎలా అన్న రీతిలో ఆలోచించడం లేదు. కొన్ని సంస్థలు ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండానే లే ఆఫ్ కాగితాన్ని చేతుల్లో పెడుతున్నాయి. వర్క్ ఫ్రం హోమ్‌లో భాగంగా ఇళ్ల దగ్గర పనిచేస్తున్న సిబ్బందిని అత్యవసర సమావేశం పేరుతో ఆఫీసుకు పిలిచిన అమెజాన్ కంపెనీ తొలగింపు లేఖలను చేతుల్లో పెడుతోంది. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. ఇలాంటి వారికోసం ఏం చేయాలో ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, వీరికి భృతి కల్పించడంపై చర్యలు తీసుకోవాలి. ఇది కేంద్రం బాధ్యత మాత్రమే కాదు. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఉమ్మడిగా ఆలోచన చేయాలి. కొత్త ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడం ఎంత కష్టమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పరిస్థితులు మన దేశంలో ఉన్న వారి తల్లిద ండ్రులను, కుటుంబసభ్యులను కూడా తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఉద్యోగాలు వెతుక్కుంటూ వెళ్లి స్థిరపడుతున్నామని భావిస్తున్న తరుణంలో తీరని మానసిక క్షోభకు గురవుతున్నారు. సంక్షోభ నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కనీసం భరోసా ఇవ్వడం లేదు. పెద్ద సంఖ్యలో భారతీయ యువత విదేశాలలో రోడ్డున పడుతున్నా ఇంతవరకు ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించకపోవడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు భరోసా కలిగించే చర్యలు చేపట్టడం లేదు. కంపెనీలకు భూములు కట్టబెడుతూ, అన్ని వసతులు కల్పిస్తున్న తరుణంలో వారిని బాధ్యులను చేసేలా చర్యలు తీసుకోవాల్సిన సమయమిది.

## 48వ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు రవీంద్ర విద్యార్థుల ఎంపిక



ఎమ్మిగనూరు ఆగస్టు 21 విభారె న్యూస్.ఆదివారం జిల్లా యోగ సంఘం ఆధ్వర్యంలో అవుట్డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి యోగా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రవీంద్రా విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. రవీంద్ర విద్యానికేతన్, రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల మరియు జి పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుంచి విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచి 48వ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు రవీంద్ర విద్యానికేతన్ నుంచి 8 -10 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో జి ఎస్ మోహిత్ కుమార్, 10 - 12 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో సి లిఖిత్, 10 - 12 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో జి.ఎస్ తేజేశ్వరి,12 - 14 సంవత్సరాల విభాగంలో జి.ఎస్ లిఖిత ఎంపికయ్యారు.రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుండి ఈ.భవిత, కే పూజిత 18- 21 అమ్మాయిల విభాగంలో ఎంపికయ్యారు.జి పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి జి ఉమేష్ గౌడ్, బిఎల్ వరప్రసాద్ 21- 25 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో పి లలనప్రియ 21- 25 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో ఎం జ్యోతి, బి అఖిల 18 నుండి 21 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో, 48వ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రవీంద్ర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ జి వి ఎం మోహన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.తమ విద్యాసంస్థలలో కేజీ నుండి పీజీ వరకు అన్ని కేటగిరీలలో రాష్ట్రస్థాయి యోగ పోటీలకు మా విద్యార్థులు ఎంపికైనందుకు తమకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని తెలియజేశారు.అదే విధంగా యోగానీ రోజువారి దినచర్యలో భాగం చేసుకోవాలని దీని వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని, యోగా చేయడం వల్ల శారీరక ఉత్సాహంతో పాటు మానసిక ఉత్సాహం కూడా పెంపొందింపబడుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డా. వై పాండురంగయ్య విద్యార్థులను అభినందించారు. కళాశాలల ప్రిన్సిపల్స్ డా. కేఈ శ్రీనివాసమూర్తి, సి. శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

## ట్రాఫిక్ నియమాలపై సోమవారం నాడు అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ దూపాడు నందు అవగాహన కార్యక్రమం.



కర్నూలు ఆగష్టు 21 విభారె న్యూస్. ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం, అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ దూపాడు లోస్టూడెంట్స్ కు ట్రాఫిక్ నియమాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం మాట్లాడుతూ పిల్లలకు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం చేసి లైసెన్స్ లేని విద్యార్థులకు వాహనాలు నడపరాదని ఏదైనా యాక్సిడెంట్ చేస్తే ం1, ముద్దాయిగా పోలీస్ కేసులో ఇరుకుంటారని పోలీస్ కేసులలో ఉన్న స్టూడెంట్స్ కు ఎలాంటి గవర్నమెంట్ ఉద్యోగాలు రావని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, పాటిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించవలసినదిగా స్టూడెంట్స్కు తెలియజేశారు ,స్నేక్ డ్రైవింగ్ ,రాంగ్ రూటు,సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలను నడపడం చేయకూడదని, ఇన్సూరెన్స్ లేని ఎలాంటి వాహనాలు కూడా నడపరాదని,హేలిమెంట్ ధరించి వాహనంలో నడపాలని,పాద చారులు ఎక్కడ పడితే అక్కడ రోడ్డు క్రాస్ చేయకూడదని జీబ్రా లైన్స్ దగ్గరే రోడ్స్ క్రాస్ చేయాలి అని, ఎలా బడితే అలా వానాలను రోడ్లపై పార్కింగ్ చేయరాదని పార్కింగ్ ప్లేస్ లుల్ల మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయవలెనని, తెలియజేశారు లైసెన్స్ లేని స్టూడెంట్స్ కు తల్లిదండ్రులు కూడా వాహనాలు నడపడానికి, ఇవ్వకూడదని ఒకవేళ లైసెన్స్ లేని వ్యక్తులకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే వారు ఆక్సిడెంట్స్ చేస్తే తల్లిదండ్రులు కూడా ముద్దాయిలు అవుతారని తెలియజేశారు.అలాగే కాలమమ స్కూల్ లో లైసెన్స్ లేని స్టూడెంట్స్ కు వాహనాలు నడపటానికి అనుమతి ఇవ్వకూడదని స్టూడెంట్స్ కి స్కూల్ లో అలోవ్ చేయొద్దని హెడ్మాస్టర్,టీచర్స్ కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం, కాలేజ్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులు చెల్లించిన ఆన్లైన్లో పేర్లు ఎక్కించడంలో జాప్యం చేస్తున్న కళాశాల ప్రిన్సిపల్

**- అడ్మిషన్స్ గడువు ముగిసిన ఆన్లైన్లో, అటెండెన్స్ బుక్ లో కనిపించని విద్యార్థుల పేర్లు.**

**- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**





కోసిగి ఆగస్టు 21 (విభారె న్యూస్) కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రూప్ అడ్మిషన్ ఫీజులు చెల్లించిన ఆన్లైన్ లో పేర్లు ఎక్కించడంలో జాప్యం చేస్తున్నా కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ఐ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఈరేష్ డిమాండ్ చేశారు. సోమవారం రోజు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో సందర్శించి విద్యార్థులు సమస్యలపై ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల దాదాపు 30 మంది గ్రూప్ అడ్మిషన్స్ ఫీజులు కట్టిన ఇప్పటి వరకు విద్యార్థుల పేర్లను ఆన్లైన్ లోనూ అటెండెన్స్ లో విద్యార్థుల పేర్లను ఎందుకు ఇంతవరకు చేర్చలేదు అనీ ప్రశ్నించారు దాదాపు కళాశాల ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న విద్యార్థులు పేర్లను చేర్చుడంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారూ అని ప్రిన్సిపాల్ తో వాగ్వాదం చేశారు కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇష్టానుసారంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని వారు మండిపడ్డాడు వెంటనే ఫీజులు కట్టించుకున్న విద్యార్థుల పేర్లను ఆన్లైన్లో, అటెండెన్స్, లో పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు సమస్యను పరిష్కరించకపోతే ఇంటర్మీడియట్ బోర్డ్ ( ఆర్ఐఓ )గారి దృష్టికి సమస్యను తీసుకెళ్తామని హెచ్చరించారుప్రిన్సిపాల్ వివరణ. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యను వెంటనే రెండు మూడు రోజుల్లోనే పరిష్కారం చేస్తామని ఫీజులు కట్టిన ప్రతి ఒక్క విద్యార్థి పేరు ను ఆన్లైన్ లో అటెండెన్స్ లో ఎక్కిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు నరసింహులు, నాయుడు, భాస్కర్,లక్ష్మన్న,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లా అభివృద్ధికై జరిగిన సిపిఎం పాదయాత్రలో పాల్గొన్న వారికి అభినందన





కర్నూలు, ఆగష్టు 21 విభారె న్యూస్ కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధిని కోరుతూ ఆగస్టు 2 నుండి 7 వరకు జరిగిన సిపిఎం మహా పాదయాత్ర సందర్భంగా ఆరు రోజులపాటు కంటిన్యూగా 120 కిలోమీటర్లు పాదయాత్రలో నడిచిన 121 మంది కార్యకర్తలను సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అభినందించి మెమొంటోను గుర్తుగా అందజేశారు.సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు సాయిబాబా అధ్యక్షతన జరిగిన అభినందన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేకమంది తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకోవడం కోసం పాదయాత్రలు నిర్వహించడం చూస్తూ ఉన్నామని, కానీ సిపిఎం పార్టీ పాదయాత్ర నిర్వహించింది అంటే అందులో ప్రజా ప్రయోజనం ప్రధాన అజెండాగా ఉంటుందన్నారు. కర్నూల్లో సిపిఎం పార్టీగా 1989 లో మొదటి దపాగా నిర్వహించిన పాదయాత్ర లో పరిశ్రమలను మూత పెట్టొద్దంటూ ప్రధాన డిమాండ్ గా పాదయాత్ర నిర్వహించామన్నారు. ఆగస్టు 2 నుండి 7 దాకా నిర్వహించిన మహా పాదయాత్ర లో జిల్లా సమగ్రాభివృద్ధి కై నిధులు, నీళ్లు, పరిశ్రమలు కేటాయించాలనే ప్రధాన డిమాండ్ తో ఈ పాద యాత్ర జరిగిందని, ఆ పాదయాత్ర లో వందల మంది నడిచినా, 121 మంది రెగ్యులర్ గా అంకిత బావంతో నడిచారని, పాదయాత్ర జయప్రదానికి అన్ని రకాల సహకారాలు అందించిన వారందరిని అభినందించారు.అభినందన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి, జిల్లా నాయకులు నిర్మల, రాధాకృష్ణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, ఆనంద్ బాబు, అంజి బాబు, రాముడు, రాజశేఖర్, అలివేలమ్మ, నగేష్, గురుశేఖర్, అరుణమ్మ, హనుమంతు, లక్ష్మన్న, లింగన్న, వీరశేఖర్, మధు, మోహన్, అబ్దుల్లా తో పాటు మరో వంద మంది పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యల పరిష్కార కొరకు సెప్టెంబర్ 8న చలో విజయవాడ



కర్నూలు, ఆగష్టు 21 విభారె న్యూస్ : మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు ధరలు కనుగుణంగా నేను చార్జీలు 20 రూపాయలు ఉండాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాగి జావకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్లతో సెప్టెంబర్ 8న చలో విజయవాడకు తరలి రండని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జే నాగేశ్వరరావు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే భారతి కార్మికులకు పిలుపునిచ్చారుమధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు చర్చించడంలో భాగంగా కార్మిక కర్షక భవన్లో కే భారతీయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రోజుకు ద్వారా వ్యక్త పద్ధతుల ద్వారా వర్కర్లపై ఆర్థిక భారం ప్రభుత్వాలు వేస్తున్నాయని పెరిగిన గ్యాస్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక భారం పడుతుందని కొత్త రాగిజావ ద్వారా అదనంగా రోజుకు 500 రూపాయలు భారం పడుతుందని నిత్యవసర వస్తువుల ధరల వల్ల రోజుకు అదనంగా 600 రూపాయలు భారం పడుతున్నాయని ఆర్థిక ద్వారాలు లేకుండా కొత్త మెనూ 20 రూపాయలు కేటాయించాలని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని సంఖ్యను పెంచాలని జీతాల పద్ధతి ఉండాలని కనీస వేతనం 6000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 8న చలో విజయవాడకు కదిలి రావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారుసమావేశంలో సరో జమ్మ శ్రీవాణి అమ్మువాయి లక్ష్మీదేవి హైమావతి సుజాత రజియా అనసూయమ్మ ఎస్తేరమ్మ చిన్నక్క శ్రీరాములు ప్రభుదాసు జహరాభి దేవమ్మ తదితరులు పాల్గొన్నారు

## చిరు' ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అన్నదానం



ఎమ్మిగనూరు టౌన్ ఆగస్టు 21 విభారె న్యూస్:-మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదినం పురస్కరించుకొని ఎమ్మిగనూరు తాలూకా మెగాస్టార్ సేవాసమితి ఆధ్వర్యంలో నీలకంటేశ్వర దేవాలయం నందు పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్ సాగర్, భరత్ సాగర్ లు మాట్లాడుతూ చిరంజీవి సినీ రంగంలోనే కాక సేవా రంగంలోనూ విశేష సేవలు అందించారని, ఆయన సేవలు తమకు స్ఫూర్తినిచ్చాయని, అందుకే తమ వంతుగా సమాజానికి సేవలు అందిస్తున్నామన్నారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజానికి ఎంతో సేవలందించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు చైతన్య, శివ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థాన అన్న ప్రసాద వితరణ కు భక్తుల విరాళం.



శ్రీశైలం ఆగష్టు 21 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దేవాలయం లో భక్తులకు ప్రతినిత్యం జరిగే అన్న ప్రసాద వితరణ కు గాను డి.వెంకట సుబ్రమణ్య శాస్త్రి శ్రీశైలం వారు రు.1,01,116 లను,బి.హరి కుమార్ రెడ్డి కర్నూలు వారు రు.1,00,116 లను శ్రీశైల దేవస్థాన కార్య నిర్వహణ అధికారి దన్ పాల్,పర్యవేక్షకులు టి.హిమ బిందుకు అందజేశారు.వీరికి దేవాలయం వారు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి లడ్డు ప్రసాదాలను అందజేసి, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు.

## గాజులపల్లె లో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రచ్చబండ



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 21 విభారె న్యూస్ :-మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని పెద్దమ్మ అరుగు వద్ద ఈ నెల 22 వ తేది మంగళవారం సాయంత్రం 4 గంటలకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రజలను చైతన్యం చేసేందుకు రాయల సీమ రచ్చబండ జరుగుతుందని జిల్లా స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు రమణారెడ్డి తెలిపారు. , ఈ రాయలసీమ రచ్చబండ కార్యక్రమం కు రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని బి సి సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగశేషు, (దండోరా ) నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాయలసీమ స్టీరింగ్ కమిటీ జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డిలు సోమవారం తెలిపారు. రాయలసీమ రచ్చబండలో గాజులపల్లి గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# స్పందనలో వచ్చిన 96 ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం. -జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్.



కర్నూలు ఆగష్టు 21 విభారె న్యూస్.స్పందన కార్యక్రమానికి 96 ఫిర్యాదులు.స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఐపియస్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) జోహరాపురం ఇందిరమ్మ గృహాలలో నా భూమి పట్టా స్థలాన్ని నాకు తెలియకుండా భూమి పట్టా మార్పిడి చేసి వేరే వ్యక్తులు ఆక్రమించుకున్నారని కర్నూలు, సాయిబాబా నగర్ కు చెందిన అంజనమ్మ ఫిర్యాదు చేశారు. 2) కర్నూలు,మాధవ నగర్ కు చెందిన ఒక ప్రవేట్ స్కూల్ లో ఇద్దరు పిల్లలకు అడ్మిషన్ ఫీజు కట్టిన వెంటనే డ్రాప్ అయిన కూడా 6 నెలల నుండి కాలాయాపన చేస్తూ డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని కర్నూలు,శ్రీరాం నగర్ కు చెందిన రేష్మ ఫిర్యాదు చేశారు. 3) ఇద్దరు వ్యక్తులు నా పొలానికి దారి లేకుండా చేసి నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని నందవరం,నాగలదిన్నె గ్రామానికి చెందిన చిన్న మునెప్ప ఫిర్యాదు చేశారు. 4) కర్నూలు,బళ్ళారి చౌరస్తా లోని యం.జి బ్రదర్స్ జే.సి.బి షోరూమ్ లో కూలీ పని కి వెళ్ళడంతో సెల్స్ మెన్ గా పని చేస్తున్న వేంకటేశ్వర్లు,బల రాముడు నన్ను నమ్మించారు.రూ.1 లక్ష ఇచ్చి ఆశ చూపించారు. నా ఆధార్ కార్డు, పాన్ కార్డు తీసుకొని నా పేరు మీద జిసిబి లోను తీసుకున్నారు.3 కంతులు కట్టారు. తరువాత జెసిబి వాహనం లేకుండా చేశారు. ఫైనాన్స్ కంతులు కట్టకుండా వెళ్ళి పోయారు. ఇప్పుడు నన్ని కంతులు కట్టమని మోసం చేస్తున్నారని కర్నూలు మండలం, దేవమాడ గ్రామం కు చెందిన నాగన్నఫిర్యాదు చేశారు.5) హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కౌతాళం గ్రామానికి చెందిన మహిళ రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేసిందని నందవరం మండలం, పోనకల దిన్నె గ్రామానికి చెందిన ప్రదీప్ ఫిర్యాదు చేశారు.6) సాధిక్,సయ్యద్ అనే ఇద్దరు వ్యక్తులు నాకు కర్నూలు లో 108 వాహనం కు డ్రైవర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.1 లక్ష 60 వేలు తీసుకొని మోసం చేశారని కల్లూరు మండలం, ఏ.గోకులపాడు గ్రామానికి చెందిన సోమశేఖర్ ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు,సిఐలు పాల్గొన్నారు.

# విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమము నకు తరలి రండి

## పిలుపు నిచ్చిన ఫ్యాప్టో

అమరావతి ఆగష్టు 21 విభారె న్యూస్.రాష్ట్రం లో ఉపాధ్యాయులలో అరవై వేల మంది ఉపాధ్యాయులు గత రెండు నెలలు గా జీతాలు రాక వాటి కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. బదలీలు రేషలైజేషన్ జరిగి రెండు నెలలు గడవక ముందే శాస్త్రీయ విధానం నకు తిలోదకాలు ఇచ్చి మరల టీచర్ల కు స్తాన చలనం నకు ప్రయత్నాలు జరుగుతుండడం తో టీచర్ల యందు మానసిక ఒత్తిడి, రాష్ట్ర విద్యా శాఖ లో అత్యున్నత అధికారి యొక్క ప్రవర్తన తో విద్యా శాఖ పై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత గురించి రాష్ట్ర ఫ్యాప్టో దశల వారిగా చేపట్టిన ఆందోళన లో భాగంగా ఈ నెల 23 వ తేదీ విజయవాడ లో వున్న రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ కార్యలయం ముందు పన్నెండు గంటల నిరసన కార్యక్రమము నకు పిలుపు ఇచ్చింది. ఈ కార్యక్రమము విజయవంతం చేయడం ద్వారా టీచర్ల యొక్క సంఘటిత శక్తి ని ప్రభుత్వము నకు చూపించవలసిన అవసరం వుంది. కాబట్టి కర్నూలు జిల్లా నుండి ప్రతి యొక్క టీచర్ తన వంతు బాధ్యత గా నిరసన కార్యక్రమము నకు హాజరు కావాలి.మన సమస్యలపై మనమే గళం వినిపించాలి. టీచర్ల యొక్క శక్తి ని ఫ్యాప్టో పిలుపు ను విజయవంతం చేయడం ద్వారా నిరూపించాలి. కాబట్టి టీచర్లు అందరూ ఆగస్టు 23 వ తేదీ విజయవాడ కమీషనర్ కార్యాలయం వద్దకు తరలి రావలసిందిగా ఫ్యాప్టో సభ్య సంఘాలు అయిన యు టి ఎఫ్, ఏస్ టి యు, ఏ పి టి ఎఫ్ 1938, ఏ పి టి ఎఫ్ 257, హెడ్మాస్టర్ అసోసియేషన్, డి టి ఎఫ్, ఆప్టా, బి టి ఎ, ఏస్ ఏస్ టి ఉపాద్యాయ సంఘం, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్, రూట, అప్రిటా సంఘాల తరపున కర్నూలు జిల్లా టీచర్ల ను కోరుతున్నాము.

## రేమట గ్రామ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కు వినతివినతి పత్రం అందచేసిన ఆర్వీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవి కుమార్.

కర్నూలు, ఆగష్టు 21 విభారె న్యూస్ :కర్నూలు:-కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ నేడు కర్నూలు కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్,జిల్లా అధ్యక్షులు అశోక్,డివైఎఫ్ఐ నాయకులు రాఘవేంద్ర వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్, డివైఎఫ్ఐ నాయకులు రాఘవేంద్ర మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కర్నూలు మండలంలోని ఉల్చాల నుండి రేమట కొత్తకోట గ్రామాల వరకు రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి పై గ్రామాల ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడిన అంబులెన్సులు సైతం రాలేని పరిస్థితి ఏర్పడిందని ఆ గ్రామాలకు ప్రయాణం చేయాలంటే ఎవరూ సహసించలేని పరిస్థితి ఏర్పడిందని రేమట,కానాపురం,కొత్తకోట గ్రామ ప్రజలు పనుల నిమిత్తము కర్నూలుకు రావాలన్నా రహదారి పూర్తిగా పాడైపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల్లో ప్రజలు గాయపడడమే కాదు ప్రాణాలను సైతం కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని గర్భిణీ స్త్రీలు,వృద్ధులు కనీసం ఆ రోడ్డుపై ప్రయాణం చేసే పరిస్థితి లేదని ఇదే విషయమై గతంలో అనేకసార్లు ప్రజాప్రతినిధులకు,అధికారులకు విన్నవించామని స్పందన లేదని కావున తమరు తక్షణమే ఉల్చాల గ్రామం నుండి రేమట గ్రామం మీదుగా కొత్తకోట గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని కోరమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద క్షేత్రంలో శ్రావణ మాస ఉత్సవాల సందడి!...



కౌతాళం ఆగష్టు 21 విభారె న్యూస్.జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్న స్వామి (నరసింహ స్వామి) క్షేత్రంలో శ్రావణ సందడి నెలకొంది..స్వామి ఉత్సవాలలో భాగంగా శ్రావణ మా సం మొదటి సోమవారం భక్తుల రద్దీ నెలకొంది.. స్వామి విశిష్ట వారాన్ని పురస్కరించుకొని స్వామికి ఆలయ అర్చకులు సుప్రభాత సేవ, దీపారాధన, మహా మంగళారతి వంటి పూజలను శాస్త్రపటం గా నిర్వహించారు.. తుంగభద్ర దిగువ కాలువలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు, పిండివంటలతో స్వామికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.. ఆంధ్ర నుండే కాక, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు స్వామి దర్శనం కోసం తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ నాగరాజు గౌడ్,ఆలయ ఈవో వాణి, పాలకమండలి సభ్యులు ,ఆలయ అధికారులు పాల్గొన్నారు... ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సీఐ ఎరిషావలి ఆధ్వర్యంలో,కౌతాళం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు..

## అభివృద్ధి పనులకు హర్షం వ్యక్తం చేస్తున్న శిల్పా నగర వాసులు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 21 విభారె న్యూస్ :-నంద్యాల 22 వార్డు రైతునగరం పరిధిలో ఉన్న శిల్పా నగర్ కు 76 లక్షలు వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కి కాలనీ వాసులు గఫూర్. బిఎస్ ఎన్ ఎల్ రవి. కేశాల్ రెడ్డి. సురేంద్ర. ధనుంజయుడు. ఏకాంబరం. రమణయ్య. తదితరులు . కృతజ్ఞతలు తెలిపారు .సోమవారం పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి ని కాలనీ వాసులు అభినందించారు . గత వారం లో .ఛైర్ పర్సన్ మాబున్నిసా కౌన్సిలర్ చంద్ర శేఖర్ రెడ్డి. మున్సిపల్ డీఈ జయ భారత్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. . శిల్పా నగరంలో డ్రైనేజీ కాలువలకు 40. లక్షలు. సిమెంట్ రోడ్ల కు 36 లక్షల పనులను మొదలు పెట్టినట్లు కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. .

## ఆర్థిక మంత్రి బుగ్గన రాకను వ్యతిరేకిస్తూ ధర్నా.




ఎమ్మిగనూరు టౌన్ ఆగస్టు 21 విభారె న్యూస్:-ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం నిరసిస్తూ 'గోబ్యాక్ ఆర్థిక మంత్రి' అంటూ సిపిఐ పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి రాకను వ్యతిరేకిస్తూ స్థానిక సోమప్ప సర్కిల్ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్,పట్టణ కార్యదర్శి రంగన్న,జిల్లా నాయకుడు భాస్కర్ యాదవులు మాట్లాడుతూ, జిల్లా పశ్చిమ ప్రాంతాలైన మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాలలో పంటలు పండక రైతులు, కూలీలు వలస బాట పడుతున్నారని, ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం పూర్తయితే వలసలు నివారిం?

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలు శిక్షే. :ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 21 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి గారి ఆదేశాలమేరకు నంద్యాల ట్రాఫిక్ పోలీసులు నంద్యాల పట్టణంలోని రాణి మహారాణి సినిమా టాకీస్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా బండ రమేష్. నందమూరి నగర్ . మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ ఇస్మాయిల్ బండ రమేష్ పై కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి ,గౌరవ నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్ . రామభూపాల్ రెడ్డి గారి ముందు హాజరుపరచగా సదరు గౌరవ జడ్జి గారు ముద్దాయికి 07 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా తాగి బండి నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

## నేడురేపు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

పెద్దకడబూరు ఆగష్టు21:ః( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని చిన్నతుంళంలో నేడు రేపు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గడప గడపకు కార్యక్రమం నిర్వహించనున్నట్లుఅలాగే 24న నాగలాపురంలోను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో పాల్గొంటారని తెలిపారు.తినిధులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**